TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 37 | సోమవారం 29-09-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితాను ప్రకటించింది టీజీపీఎస్సీ. ఒక వెకెన్సీని విత్ హెల్డ్‌లో పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రూప్-2 నోటిఫికేషన్‌ను 2022లో విడుదల చేయగా, 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించారు. దాదాపు 2,49,964 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే.. ఓఎంఆర్ పత్రాల్లో లోపాలు, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో 13,315 మందిని కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగిలిన 2,36,649 మంది అభ్యర్థులకు సంబంధించిన మార్కులు, జనరల్ ర్యాంక్ లిస్ట్‌ను ఈ ఏడాది మార్చి 11న టీజీపీఎస్సీ విడుదల చేసింది.

## కుప్వారాలో చొరబాటు యత్నం భగ్నం..

### ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భద్రతా బలగాలు ఆదివారం నాడు భగ్నం చేశాయి. పాకిస్థాన్ ఆక్రమిత భాగం నుంచి భారత భూభాగంలోకి అడుగుపెట్టేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించడంతో అప్రమత్తంగా ఉన్న భద్రతా బలగాలు కాల్పులు ప్రారంభించాయి. ఇరువైపులా హోరాహోరీ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు హతమార్చాయి. కాగా, కెరాన్ సెక్టార్‌లో కాల్పులు కొనసాగుతుండటం, ఎల్‌ఓసీ వెంబడి వాతావరణ ప్రతికూలతల కారణంగా మృతదేహాలను ఇంకా స్వాధీనం చేసుకోలేదని తెలుస్తోంది. మిలిటెంట్లు ఎవ్వరూ తప్పించుకుపోకుండా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బోర్డర్ బెల్ట్ వెంబడి తప్పించుకునేందుకు అవకాశమున్న అన్ని మార్గాలను సీల్ చేసేందుకు అదనపు బలగాలను మోహరించారు. అతి సున్నితమైన చొరబాట్ల జోన్‌గా కెరాన్ సెక్టార్‌కు పేరుంది. శీతాకాలానికి ముందు రెండు నెలలూ ఉగ్రవాదులు ఈ జోన్ నుంచి చొరబాటు యత్నాలకు పాల్పడుతుంటారు. దీంతో క్రాస్-బోర్డర్ టెర్రరిజాన్ని నిరోధించేందుకు భద్రతా బలగాలు నిఘా ముమ్మరం చేస్తుంటాయి.



# ఆసియా కప్ విజేత భారత్

## తిలక్ అజేయ అర్ధ శతకం..

ఆసియా కప్ ఫైనల్లో అజేయ భారత్ జయభేరి మోగించింది. ఊహించిన దానికంటే ఉత్కంఠగాసాగిన టైటిల్ పోరులో తిలక్ వర్మ (69 నాటౌట్)వీరోచిత పోరాటంతో ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. మునివేళ్లపై నిలబెడుతూ సాగిన పోరులో భారత్. తిలక్ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. సంజూ శాంసన్ (24), శివం దూబే(33)లతో అర్ధ సెంచరీ భాగస్వామ్యాలు నెలకొల్పిన తిలక్.. రవుఫ్ వేసిన చివరి ఓవర్లో సిక్సర్‌తో విజయాన్ని ఖాయం చేశాడు. ఒకే రన్ అవసరంకాగా.. రింకూ సింగ్(4 నాటౌట్) బౌండరీ బాదడంతో తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. లీగ్ దశ సూపర్ 4లో అలవోకగా నెగ్గిన టీమిండియాకు ఫైనల్లో పాకిస్థాన్ నుంచి గట్టిపోటీ ఎదురైంది. ఛేదనలో టోర్నీ ఆసాంతం అదరగొట్టిన అభిషేక్ శర్మ(5) ఫైనల్లో ఉసూరుమనిపించాడు. పెద్ద షాట్లతో విరుచుకుపడాలనుకున్న అభిని పాక్ పేసర్ ఫహీం స్లో డెలివరీతో బోల్తాకొట్టించాడు. ఆ కాసేపటకే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) లాంగాఫ్‌లో షాట్‌కు యత్నించి సల్మాన్ అఘా చేతికి దొరికాడు. దాంతో..2.3 ఓవర్లలో 10 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. సమోచితంగా ఆడాల్సిన ఓపెనర్ శుభ్‌మన్ గిల్(5 నాటౌట్) సైతం ఫహీం ఓవర్లోనే రవుఫ్ చేతికి దొరికాడు.. అయినా సరే తిలక్ వర్మ (1నాటౌట్) ఒత్తిడిలోననూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ శాంసన్(24) ఔటయ్యాడు. అబ్రార్ ఓవర్లో బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా సంజూ ఆడిన బంతిని ఫఖర్ చక్కగా అందుకున్నాడు. దాంతో.. 57 పరుగుల విలువైన భాగస్వామ్యానికి తెరపడింది. సంజూ శాంసన్(24)తో కలిసి 44 బంతుల్లో 50 రన్స్ జోడించాడు. అబ్రార్ ఓవర్లో తిలక్, ఆయూబ్ ఓవర్లో చెరొక సిక్సర్ బాదిన ఈ ఇద్దరూ జట్టు స్కోర్ 70 దాటించారు. రన్‌రేటు పెరుగుతున్నందున పెద్ద షాట్‌కు యత్నించిన సంజూ వెనుదిరిగాడు. ఇంకా విజయానికి 46 బంతుల్లో 70 రన్స్ కావాలి. రవుఫ్ వేసిన 15వ ఓవర్లో.. దూబే బౌండరీ బాదగా చివరి బంతిని తిలక్ స్టాండ్స్‌లోకి పంపగా జట్టు స్కోర్ వందకు చేరింది. రవుఫ్ వేసిన 18వ ఓవర్లో శివం దూబే(33) సిక్సర్‌తో సమీకరణం 12 బంతులకు 17 రన్స్‌గా మారింది. ఫహీం మూడు బంతులకు మూడు రన్స్ రాగా.. నాలుగో బంతిని బౌండరీకి పంపాడు దూబే.. చివరి బంతికి ఔటయ్యాడు. చివరి ఓవర్లో 10 రన్స్ అవసరమవ్వగా.. తిలక్ సిక్సర్‌తో జట్టును విజయానికి చేరువ చేశాడు. రింకూ సింగ్ బౌండరీ కొట్టడంతో రెండు బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్ల విజయంతో విజేతగా నిలిచింది టీమిండియా.



# చెరువులపై కన్నేస్తే సహించేది లేదు..

## బతుకమ్మకుంట ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..

**హైదరాబాద్:** తాను హైడ్రా ఆలోచన చేసినప్పుడు చాలామంది చాలా రకాలుగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొంత మందికి అర్థం కాలేదు.. కొంతమందికి అర్థయినా వారి భూముల కబ్జాలు బయటపడుతాయని వ్యతిరేకించారని తెలిపారు. ఆదివారంఅంబర్‌పేటలో పర్యటించిన రేవంత్.. బతుకమ్మకుంట ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్వయంగా మొదటి బతుకమ్మను కుంటలో వదిలి బతుకమ్మ కుంటను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత వాతావరణంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం 2 సెంటిమీటర్ల వర్షాన్ని తట్టుకునే విధంగా గత పాలకులు హైదరాబాద్ స్ట్రక్చర్ నిర్మాణం చేశారని తెలిపారు. హైదరా బాద్ ఒకప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్మించుకున్నదని చెప్పుకొచ్చారు. కానీ.. ఇప్పుడు ఒక్క గంటలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు అవుతుందని వివరించారు. ఆనాడు నగర ప్రజలను కాపాడుకోవడానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన ప్రణాళికే మూసీ నది అని గుర్తు చేశారు. కానీ.. కబ్జాల పర్వంలో చెరువులు, నదులను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అందుకే ప్రభుత్వం, హైడ్రా ఉక్కుపాదంతో తాటతీస్తోందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మూసీ నది అభివృద్ధి, తన సొంత లాభం కోసం కాదని పేర్కొన్నారు. పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం తన ఉద్దేశం కాదని వివరించారు. మూసీ ఉప్పొంగినప్పుడు ఏంజీబీస్ మునిగిపోయిందని తెలిపారు. ఇక్కడ ఒక నాయకుడు కబ్జా పెట్టారని మండిపడ్డారు. అతని పేరు చెప్పాల్సిన అవసరం లేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అంతీతంగా కాలేరు వెంకటేష్ పనులు చేయాలని తనని కోరారని చెప్పుకొచ్చారు. అలాగే అందరూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పనులు తన దృష్టికి తెచ్చి పనులు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కోరిక మేరకు హనుమంత రావు పేరు పెట్టడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బతుకమ్మకుంట కోసం హనుమంతరావు జీవిత ఆశయంగా పోరాటం చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు అంబర్‌పేట బతుకమ్మ కుంటకు వీహెచ్ పేరు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తుమ్మిడికుంట కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలిసో.. తెలీకో.. చెరువున్న చోట హీరో నాగార్జున కన్వెన్షన్ హాల్ కట్టారని తెలిపారు. హైడ్రా కూల్చివేసి వివరాలు చెప్పాక నాగార్జున వాస్తవం గ్రహించారని చెప్పుకొచ్చారు. కబ్జా చేసిన రెండెకరాలను ప్రభుత్వానికి ఇచ్చేశారని పేర్కొన్నారు. చెరువుల బాగు కోసం సహకరిస్తానని నాగార్జున హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# తెలంగాణలో మరో రెండురోజులు వానలే

## హెచ్చరించిన వాతావరణశాఖ..

**హైదరాబాద్:** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలు న్నాయని తెలిపింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6కిలోమీటర్ల వరకు విస్తరించి నైరుతి వైపునకు ఎత్తుకు వంగి ఉందని.. ఇది రాబోయే 24గంటల్లో బలహీనపడుతుందని తెలిపింది. ఆదివారం నుంచి మంగళవారం మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా పశ్చిమం వైపు కదులుతూ అక్టోబర్ ఒకటి నాటికి గుజరాత్ తీరం వెంబడి ఈశాన్య అరేబియా సముద్రం మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సెప్టెంబర్ 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో అక్టోబర్ ఒకటిన ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఆదివారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని.. పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేసింది. ఉదయం, రాత్రి సమయాల్లో పొగమంచుతో కూడిన పరిస్థితులు నెలకొనే సూచనలున్నాయని చెప్పింది.



# తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం..


## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



అచ్చంపేట : కాంగ్రెస్-బీజేపీ దొందూ దొందే.. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరూ కలిసే తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జనగర్జన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే.. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం కొత్త నవోదయ స్కూల్ ఇవ్వలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాకు నవోదయ స్కూల్ రాలేదు. కాంగ్రెస్, బీజేపీ 12 ఏండ్లుగా సతాయిస్తు వస్తున్నాయి. ఒక గుడికి పైసలు ఇవ్వలేదు.. ఒక బడికి పైసలు ఇవ్వలేదు. కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే.. ఇద్దరూ కలిసి తెలంగాణను బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా మనల్ని ఎదుర్కొలేకనే కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇద్దరు కలిసి ఉన్నారని ఎందుకు అంటున్నానంటే.. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ రైడ్స్ జరిగాయి ఏడాది క్రితం. ఇంట్లోకి మెషీన్లు పోతున్నాయి.. గుట్టలు గుట్టలుగా పైసలు ఉన్నాయని వార్తలు వచ్చాయి.. ఏడాది అయినా మంత్రి, ఈడీ నోరు విప్పడం లేదు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా మాట్లాడం లేదు. ఇద్దరు కలిసిమెలిసి అండర్ స్టాండింగ్‌లో పని చేసుకుంటున్నారు. అందుకే గుర్తు పెట్టుకోండి. ఇక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నడుపుతున్న ప్రభుత్వం తప్ప ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కాబట్టి రెండు పార్టీలను బొందపెట్టేందుకు అచ్చంపేటలోనే బ్రహ్మాండమైన అవకాశం ఉంది.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు సత్తా చూపిస్తారని ఆశిస్తున్నాను అని కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆయుధాలు వీడితే ఒక్క పోలీసు బుల్లెట్ కూడా పేల్చం

## కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: మావోయిస్టులతో కాల్పుల విరమణ ప్రసక్తే లేదని, ఆయుధాలు వీడాల్సిందేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ఆయుధాలు వీడితే ఒక్క పోలీసు బుల్లెట్‌ను కూడా పేల్చమని చెప్పారు. ఢిల్లీలో ఆదివారంనాడు 'నక్సల్ ముక్త్ భారత్'పై సెమినార్ ముగింపు సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, మావోయిస్టులు లొంగిపోతే స్వాగతిస్తామని, వారికి పునరావాసం కల్పిస్తామని అన్నారు. 'ఇటీవల కొంత గందరగోళం సృష్టించేందుకు ఒక లేఖ రాశారు. ఇంతవరకూ జరిగిందంతా పొరపాటని, లొంగిపోవాలని తాము అనుకుంటున్నందున కాల్పుల విరమణ ప్రకటించాలని అందులో కోరారు. దానికి నేను చెప్పే సమాధానం ఒకటే. కాల్పుల విరమణ ప్రసక్తే లేదు. లొంగిపోవాలని అనుకుంటున్నప్పుడు కాల్పుల విరమణ అవసరం ఏముంది? మీరు ఆయుధాలు వదిలి రండి. పోలీసులు ఒక్క బుల్లెట్ కూడా పేల్చరు' అని అమిత్‌షా స్పష్టం చేశారు. మావోయిస్టుల కాల్పుల విరమణ ఆఫర్‌ను స్వాగతిస్తున్న వారిపై అమిత్‌షా మండిపడ్డారు. వామపక్ష తీవ్రవాదంపై చేపట్టిన 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను ఆపేయాలని ఇటీవల వామపక్షాలు ముఖ్యంగా సీపీఐ, సీపీఐ-ఎంలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయని చెప్పారు. 'మావోయిస్టులను ఎందుకు రక్షించాలని వాళ్లు అనుకుంటు న్నారు? గిరిజన బాధితుల మానవ హక్కుల పరిరక్షణకు ఎన్జీవోలు ఎందుకు ముందుకు రావడం లేదు? ప్రభుత్వానికి సుదీర్ఘ లేఖ రాసిన వాళు, ఎప్పుడైనా గిరిజన బాధితులపై ఒక ఆర్టికల్ రాయడం కానీ, ప్రభుత్వానికి సలహా కానీ ఇచ్చారా?' అని ప్రశ్నించారు.

### 2026 మార్చి 31 కల్లా..

వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పిస్తామని అమిత్‌షా పునరుద్ఘాటించారు. అయితే నక్సలిజంతో ప్రమేయమున్న వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చేంత వరకూ నక్సలిజంపై పోరాటం కొనసాగుతుందని చెప్పారు. నక్సలైట్లను అరెస్టు చేసేందుకు, లొంగిపోయేలా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తాము తీసుకున్నామని, ఒక అవకాశం కూడా ఇచ్చామని చెప్పారు.

# అఖండ ఆన్ ఫైర్..



**విజయవాడ, సెప్టెంబర్ 28 :**
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు. తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నాసూటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు.అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలెప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటున్నురు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 28 :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని



అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

**విజయవాడ, సెప్టెంబర్ 28 :**
ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు.

శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం.రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు.టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్లు అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కొత్తగా కారవాన్ పార్క్

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 28 :**
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

**ఏలూరు, సెప్టెంబర్ 28**
పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్దాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడి పుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు.సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్దాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే.పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.

## ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్



**అనంతపురం,సెప్టెంబర్ 28 :**
సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు.ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. దీనికోసం ఏపీఐఐసీ వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం కూడా రూ.2 వేల కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతి ఇచ్చింది. భూమి సేకరణ బాధ్యతను ఏపీఐఐసీకి అప్పగించారు. ఒక్కో ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు పరిహారం చెల్లించాలని అనుకుంటున్నారు. భూముల ధరలు ఆ ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనను ఏపీఐఐసీకి పంపారు. త్వరలోనే భూసేకరణ ప్రక్రియ మొదలు కానుంది.

## అమరావతిలో సీఆర్డీఏ సొంత భవనం

**అమరావతి,సెప్టెంబర్ 28 :**
అమరావతి సరికొత్త సంచలనాలకు వేదికగా మారుతోంది. అమరావతి లోని సచివాలయ ప్రాంగణంలో 16,000 మందికి పైగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు, వారి కుటుంబ సభ్యులు అమరావతి చేరుకున్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను ఎక్కువమంది పరిశీలించారు. ఈ కార్యక్రమంతో అమరావతి పునర్నిర్మాణ పనుల గురించి, అక్కడ ప్రగతి గురించి మరింత ప్రచారం జరగనుంది. సాధారణంగా విద్యాధికులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ డీఎస్సీ నియామకంతో అభ్యర్థులు సైతం సంతృప్తితో ఉన్నారు. కచ్చితంగా వారు అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో సానుకూల ప్రచారం చేస్తారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందుకే అమరావతి కేంద్రంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అమరావతిలో సిఆర్డిఏ కార్యాలయంఅందుబాటులోకి వచ్చింది. దసరాకు ఈ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అడుగడుగునా ఆధునిక నిర్మాణ శైలి, ఆకట్టుకునే ఇంటీరియర్స్, సిబ్బంది కోసం వర్క్ స్టేషన్లు.. ఇలా సకల సౌకర్యాలతో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన.. రాయపూడి సమీపంలో ఈ భవనం దాదాపు పూర్తయింది. అమరావతిలో నియామక పత్రాలు అందుకునేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మిగతా నిర్మాణాలను సైతం చూస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షించేది సిఆర్డిఏ. అటువంటి విభాగానికి ప్రత్యేక భవనం ఉండాలని భావించింది టిడిపి ప్రభుత్వం. సిఆర్డిఏ ప్రాజెక్టు కార్యాలయ పనులు ప్రారంభించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ 2024 ఎన్నికల కు ముందు వైసీపీ ప్రభుత్వం హడావిడి చేసింది. కానీ పూర్తి చేయలేకపోయింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఎక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. పది నమూనాలు తయారు చేసి వెబ్సైట్లో ఉంచారు. ప్రజల నుంచి ఓటింగ్ కోరారు. ఎక్కువమంది ఏ నమూనాకు ఓటు వేశారో దాని ప్రకారం భవనం ఎలివేషన్ రూపొందించారు. కార్యాలయ ముఖద్వారానికి సంబంధించి లైటింగ్ డిజైన్ సైతం ఓటింగ్ పెట్టారు. అయితే సి ఆర్ డి ఏ భవనం లో ప్రతి విభాగం ప్రత్యేకమైనదే. కార్యాలయం ముందు భాగంలో ఎత్తైన జాతీయ జెండా పోస్ట్ ఏర్పాటు చేశారు. శబ్దాన్ని నియంత్రించేందుకు అంతర్గతంగా బాఫిల్ సీలింగ్ నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం అమరావతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ దసరాకు భవనం ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు వెళ్తున్నవారు భవనాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు.

# చిరంజీవి వర్సెస్ బాలకృష్ణ



**విజయవాడ, సెప్టెంబర్ 28 :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నందమూరి బాలకృష్ణ అవకాశం ఇచ్చారా? లేకుంటే మెగాస్టార్ చిరంజీవి అప్పటి ఘటనపై క్లారిటీ ఇచ్చారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని అవకాశంగా తీసుకుందా? టిడిపి, జనసేన మధ్య విద్వేషం రెచ్చగొడుతోందా? కాపు, కమ్మ సామాజిక వర్గం మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. అసెంబ్లీలో బాలకృష్ణ ప్రసంగంపై వివాదం రేగిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. కేవలం తన ప్రస్తావన తీసుకొచ్చినందుకు మాత్రమే తాను స్పందించినట్లు చెప్పారు. తన సినిమాలతో పాటు ఇతరుల సినిమాల టిక్కెట్లు విషయంలో కూడా తాను మాట్లాడిన విషయాన్ని ప్రస్తావించారు. చిరంజీవి స్పందించిన నాటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నాలు చేసింది. సహజంగానే మెగా ఫ్యామిలీ, నందమూరి కుటుంబాల మధ్య సినీ ఆధిపత్యం అనేది సహజం. దశాబ్దాలుగా అభిమానులు విడిపోతూ వచ్చారు. కానీ అనూహ్య పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్.. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్న క్రమంలో రెండు కుటుంబాల మధ్య స్నేహం పెరిగింది. అది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ శాసనసభలో ఆ వ్యాఖ్యలు చేయడం.. చిరంజీవి స్పందించడంతో తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాటపడుతోందిప్రభుత్వ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది అన్నది బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్య. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ప్రభాస్, మహేష్ బాబు, రాజమౌళి లాంటి వారిని పిలిచి జగన్మోహన్ రెడ్డి అవమానించారని.. అపాయింట్మెంట్ ఇచ్చి.. చాలా దూరం నడిపించారని.. ముందుగా సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో మాట్లాడాలని సూచించారని.. టిక్కెట్ల ధర పెంపు కోసం అప్పట్లో చాలా అవమానించారని కామినేని అన్నారు. దీనిపై బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో కాదు.. ఇప్పుడు కూడా తనకు అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు. అంతే తప్ప మెగాస్టార్ చిరంజీవిప్రస్తావన ప్రత్యేకంగా తీసుకురాలేదు.అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తే.. అప్పట్లో సీఎం జగన్మోహన్ రెడ్డికి కలిసేందుకు తనను పిలిచారని.. తాను రానని చెప్పానని.. ఆ సైకోను కలవడం తనకు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు బాలకృష్ణ. వెళ్లిన వారికి అవమానం జరిగిందని చెబుతూనే.. తనకు ఇటీవల ఫిలిం ఛాంబర్ వారు సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు పిలిచారని.. ఓ జాబితా తయారు చేశారని.. ఆ జాబితాలో తొమ్మిదో పేరుగా చేర్చి తనను తీవ్రంగా అవమానిం చారని గుర్తు చేశారు బాలకృష్ణ. తాను ఇదే విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను ఫోన్ చేసి అడిగానని కూడా చెప్పుకొచ్చారు. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చేసరికి.. ఆయన స్పందించారు. అప్పట్లో సినీ పరిశ్రమకు అవసరమైన విన్నపాలు చేసేందుకు జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు నిర్ణయించామని.. అపాయింట్మెంట్ కోరితే.. కరోనా నిబంధనలతో కొద్దిమంది మాత్రమే రావాలని కోరారని.. అందుకే ఆ కొద్ది మందితో వెళ్లి కలిసామని క్లారిటీ ఇచ్చారు.ఎప్పుడైతే చిరంజీవి ఆ ప్రకటన చేశారో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూసింది. అప్పట్లో చిరంజీవి చేతులు జోడిస్తూ జగన్మోహన్ రెడ్డికి చేసిన విజ్ఞప్తికి సంబంధించిన ఫోటోలతో పాటు వీడియోలను లీక్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. అది 2024 ఎన్నికల్లో కూడా ప్రభావం చూపింది. పవన్ కళ్యాణ్ సైతం దీనిని చాలా సందర్భాల్లో ఖండించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయి గల మెగాస్టార్ చిరంజీవితో దండం పెట్టించుకున్న కుసంస్కారి జగన్ అంటూ చాలా సందర్భాల్లో డైరెక్ట్ గా మాట్లాడారు.. పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ మైత్రి ఉంటుందని ప్రకటన చేశారు. మరోవైపు కాపు, కమ్మ సామాజిక వర్గం రెండు కలిసి పని చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నం కావాలి. రెండు కులాల మధ్య కుంపట్లు రేపాలి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిలో ఉంది. కానీ దీనికి విరుగుడుగా పవన్ కళ్యాణ్ చర్యలు తప్పకుండా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సర్కారు చేతికి మెట్రో...

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 :**
భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13 వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల



అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆ స్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వ మాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.. మరోవైపు మెట్రో రెండవ దశకు కేంద్రం అంతగా ఆసక్తి చూపించని స్థితిలో నిధులు లభ్యత ఎలా సాధ్యమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

# నెగ్గిన రేవంత్ పంతం.. నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!

**హైదరాబాద్,సెప్టెంబర్ 28 :**
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరపున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.



# మన సంస్కృతి ప్రతిబింబం
# బతుకమ్మ పండుగ..

**తెలంగాణ సంస్కృతి ప్రతిబింబం బతుకమ్మ పండుగ..**

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ..**

**తెలంగాణ ఆడబిడ్డలకు పూల పండుగ బతుకమ్మ..**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటే వేడుక బతుకమ్మ.. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ గౌరవమైన పండుగ బతుకమ్మ.. ఇంటిల్లిపాదీ ఏకమై, ఊరూ వాడా ఒక్కచోట చేరి రంగురంగుల పూలను పేర్చి ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండుగే బతుకమ్మ..జనపదుల ఆచారాలు చాలా ప్రాచీనమైనవి. అవి వేలయేండ్ల పూర్వపువి. ఒక్కో జాతికి, ప్రాంతానికి పరిమితమైనవి. బతుకమ్మ మనకు, మన తెలంగాణాకే పరిమితమైంది. ప్రపంచంలో మరెక్కడా లేని పూల పూజ మన సంస్కృతి లో లీనమైంది బతుకమ్మ జానపదుల పండుగ. బతుకమ్మ ఆటలో ఆదీవాసీల గుస్సాడి నృత్యం, చప్పట్లలో జానపదుల పాట,కోలాటం లో ఆటల కలయిక మన మూలాలను ఎరుకపరిచే మంచి సంప్రదాయం. బతుకమ్మ అచ్చ తెలుగు మాట.భగవంతుడిని పూలతో పూజిస్తారు కానీ, పూలనే భగవంతుడిగా పూజించే వేడుక బతుకమ్మ.. తీరొక్క పువ్వుల పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నం ఎంగిలి పూల బతుకమ్మ..నుంచి మొదలుకొని సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు రోజుకో ప్రసాదాలతో పసి పిల్ల నుంచి పండు ముత్తైదువా వరకు బతుకమ్మ పేర్చుకొని ... చిత్తు చిత్తుల బొమ్మ శివుడి ముద్దుల గుమ్మా బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈవాడలోన అంటూ శివుడి పట్టపురాణి గౌరీ దేవిని భక్తితో ఆరాధిస్తూ పూల లోనే అమ్మల గన్న అమ్మ పార్వతి దేవిని కొలుస్తూ ఆడపడుచ్చులు కోలాటాలతో ఆనందిస్తారు చెరువులు ,కుంటలు జలకళ సంతరించుకునే ప్రతి చోట బతుకమ్మ విశిష్టత కనిపిస్తుంది , తెలంగాణ లో ప్రతి పల్లె పట్నం బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు , పేద ,ధనిక తేడా లేకుండా ఈ పండుగకు ఆడపిల్లలను అత్త గారింటినుంచి పుట్టింటికి తీసుకొని వచ్చి తమాకు ఉన్నదాంట్ల కొత్త బట్టలు పెట్టి బతుకమ్మ ను ఆడపడుచుల తలపై పెట్టి గౌరమ్మను గంగమ్మ వద్దకు సాగనంపుతారు. రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళు ్లగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి.

## తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు

9 రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరిరోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.అటుకుల బతుకమ్మ: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మ: ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు. నానే బియ్యం బతుకమ్మ: నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు. అట్ల బతుకమ్మ: అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు. అలిగిన బతుకమ్మ: ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు. వేపకాయల బతుకమ్మ: బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. వెన్నముద్దల బతుకమ్మ: నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు. సద్దుల బతుకమ్మ: ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకా య అన్నం, కొబ్బరన్నం, నువ్వుల న్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యా లలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలి పువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు

## చరిత్రలో పండుగ ప్రాముఖ్యత

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యలు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యలు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ (ప్రస్తుత కరీంనగర్ జిల్లా) లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాస్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. సా.శ 1010లో నిర్మాణం పూర్తయ్యాక



భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో ప్రతిష్ఠించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తూ మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు తెలంగాణవాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.

## బౌద్ధ పీఠికలో బతుకమ్మ

బుద్ధుని పీఠికలు జాతక కథల్లో బతుకమ్మ ఆనవాలు లేకపోలేదు బతుకమ్మ ని ఎవరు ఎప్పటి నుంచి ఆరాధిస్తున్నారో తెలియడం కష్టమే ఒకో చరిత్ర ఒకోలా చెబుతుంది జైన బౌద్ధ మాత కాలంలో కూడా బతుకమ్మ వేడుకలు వున్నట్టు గా మానకి ఆధారాలు లభిస్తున్నాయ్. బుద్ధునికి ప్రతీకగా నమస్కరించేవారు. పూలు, ఇసుక, మట్టి, పేడ స్తూపాలను నీటిలో కలిపేసే వారు. వాళు ్ళ తిరుగాడిన ప్రదేశాల్లోని ఎన్నో వాగులు, ప్రవాహాలు భిక్కేరులుగా పిలుబడుతున్నది ఒక్క తెలంగాణలోనే. అందువల్లనే తొలుత బౌద్ధులైన గిరిజనులు, వనజనులు ఈ ఆచారాన్ని కొనసాగించివుంటారు. దానికి వారి కోరికలు మన్నించిన అమ్మదేవతకు ప్రతీకగా తర్వాత చేసుకుని వుంటారు. పిదప కాలాల్లో వచ్చిన మతపరిణామాలవల్ల ఈ దేవతలను తమ, తమ మతదేవతలుగా చేసుకున్నారు. ఆ దేవతలే బౌద్ధంలో హారీతిగా, జైనంలో ఆమ్రకూష్మాండినిగా, హిందూమతంలో అంబికగా పూజింపబడ్డారు. తెలంగాణాలో అతిప్రాచీనమైన అమ్మదేవతల ఆరాధనమే తల్లుల రూపంలో ఏ దేవత వచ్చినా తమ దేవతల్లో కలుపుకున్న సంప్రదాయమేబతుకమ్మజాతరగా నిలిచిపోయింది. దసరాపండుగతో బతుకమ్మను కలుపడం, అమ్మదేవతలను కాకుండా పితృదే వతలను పూజించే ఆచారంగా మారడం 'పెత్రామాస' (పితృ అమావాస్య)ను ఈ పండుగలో చేర్చడం తర్వాతి కాలాల్లో వచ్చిన పరిణామమే.

## బతుకమ్మ సంస్కృతి లో ప్రజా ఆరోగ్యం

కాకతీయుల కాలంలో బతుకమ్మ పండుగ ను ప్రజా ఆరోగ్యంగా మలిచారు కాకతీయ శత్రు రాజులైన యాదవులు మనకు జీవనదులైన కృష్ణ ,గోదావరి నదుల నుంచి నీరు రాకుండా కట్టడి చేయడం తో గొలుసుకట్టు చెరువుల నిర్మాణం అంకురార్పణ జరిగింది , ఓ చెరువు నుంచి మరో చెరువుకు నీరు చేరే క్రమంలో చెరువు లో వ్యర్థాలు ఇతర నీటి తో నీరు కలుషితం అవుతూండేది ముఖ్యంగా ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. కొత్త నీరు చేరడం తో పాటు గా చెరువు లో వ్యర్థాలు ఇతర నీటి తో నీరు కలుషితం అవుతుంది చెరువులన్నీ నీటిని శుభ్రపరచడం నాటి ప్రభుత్వాలతో కొంత మేర జరిగేది దీనితో కలుషిత నీరు తాగి ప్రజలు ఇబ్బందుల పాలు అయ్యారు దీన్ని గమనించి చెరువుల శుద్ధి కార్యక్రమం చేపట్టడానికి ప్రజలకు తంగేడు ,గునుగు నీటిని శుద్ధి చేసే గుణాలు ఉండటం తో ఈ పూల పండుగను ప్రారంభించారని ఇందులో వాడే గౌరామ్మా పసుపుతో చేయడం తో యాంటీ బయోటిక్ గా నీరు వెంటనే శుద్ధి జరిగేది రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరు బయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. ఇవ్వని నీటిని మరింత శుద్ధి చేసి వడపోస్తాయి ఆలా ప్రజా ఆరోగ్యం బతుకమ్మ పండుగలో మేళవించిది. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది. ఇలా బతుకమ్మ పండుగ ఖండతారలకు వ్యాపించి బతుకునిచ్చిన అమ్మగా వాసికెక్కింది



**రచయిత**

**పసునూరి రాజేంద్ర ప్రసాద్ .**

**జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి**















# ఇక బాబాయ్‌తో.. కొరటాల శివ-బాలకృష్ణ కాంబో ఆన్ ది వే..!



బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్నాడు టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం అఖండ 2లో నటిస్తుండగా.. డిసెంబర్ 5న ఈ మూవీ విడుదల కానుంది. దీంతోపాటు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో హిస్టారికల్ యాక్షన్ ఫిలింను ప్రకటించాడు. కాగా ఇప్పుడు బాలయ్యకు సంబంధించిన మరో ఆసక్తికర వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. మిర్చి, శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, దేవర సినిమాలతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు డైరెక్టర్ కొరటాల శివ. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ నెక్ట్స్ బాలయ్యతో ఓ సినిమాను లైన్‌లో పెట్టబోతున్నాడన్న వార్త నెట్టింట మార్మోగుతుంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్‌నీల్‌తో చేస్తున్న డ్రాగన్‌తో బిజీగా ఉన్న నేపథ్యంలో మరోవైపు కొరటాల దర్శకత్వంలో టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ దేవర 2 ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలో కొరటాల శివ కొత్త స్క్రిప్ట్‌లను రెడీ చేసే పనిలో ఉన్నాడట. బాలకృష్ణ కోసం ప్రత్యేకించి ఓ సినిమా కూడా ప్లాన్ చేస్తున్నాడని వార్తలు ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ మూవీ బాలకృష్ణకు సరిగ్గా సూటయ్యేలా ఉండబోతుందని నెట్టింట జోరుగా చర్చ నడుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే బాలకృష్ణ, కొరటాల శివ కాంబోలో రాబోతున్న తొలి సినిమా కానుంది. బాలయ్య నటించిన సింహా సినిమాకు కొరటాల శివ డైలాగ్స్ అందించినప్పటికీ డైరెక్టర్ బోయపాటి శ్రీను ఆ క్రెడిట్ ఇవ్వలేదని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొరటాల బాలకృష్ణ మధ్య చర్చలు నడుస్తోంది. మరి రాబోయే రోజుల్లో ఈ సినిమాపై ఏమైనా స్పష్టత వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్, అభిమానులు. అప్పుడు అబ్బాయి తారక్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన కొరటాల ఇక ఇప్పుడు బాబాయితో కలిసి ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తాడనేది ఆసక్తికరంగా మారింది.

# అనుదీప్‌తో సినిమా చేస్తున్నా..

## కామెడీ చేయడం చాలా కష్టమైన పని : కయాదు లోహర్

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్. నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.

# ఇంకా కోలుకోని పవన్ కళ్యాణ్..

## అసలు ఆయన ఆరోగ్య సమస్య ఏంటి?



రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం సినిమాలు, రాజకీయాల్లో సమాంతరంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వేగంగా పరుగులు పెడుతున్నారు. కానీ ఈ వేగమే ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందన్న వార్తలు అభిమానులను కలవరపెడుతున్నాయి. తాజాగా విడుదలైన 'ఓజీ' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో వర్షంలో తడిసిన పవన్ కళ్యాణ్ అప్పటి నుంచి వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు సమాచారం. ఈ కారణంగానే సినిమా ప్రమోషన్స్, ఆ తర్వాత ఇతర కార్యక్రమాల్లో ఆయన కనిపించక పోవడంపై పలు ఊహాగానాలు వెల్లువెత్తాయి. గతంలోనూ ఇలాగే ఆయన వైరల్ ఫీవర్‌కి గురయ్యారు. పవన్ కళ్యాణ్ గతంలో కమిటైన 'హరిహర వీరమల్లు' సినిమాను పూర్తిచేసి విడుదల చేశారు. అదే సమయంలో 'ఓజీ' సినిమాను పూర్తిచేసి సెప్టెంబర్‌లో రిలీజ్ చేశారు. అభిమానులకు ఫుల్ మాస్ ఫీస్ట్‌గా మిగిలిన ఈ మూవీకి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం సెట్స్‌పై ఉంది. ఈ సినిమాతో తాత్కాలికంగా సినిమాలకు విరామం ఇవ్వాలని భావిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. జనసేన పార్టీ అధ్యక్షుడిగా గతంలోనే రాజకీయ రంగ ప్రవేశం చేసిన పవన్, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర పాలనలో కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రజల సమస్యలపై అపారమైన శ్రద్ధ, వ్యవస్థలపై పట్టు సాధించేందుకు రోజుకి 18 గంటలపాటు పని చేస్తున్నారట. ఈ కారణం వలన ఆయనకు శారీరకంగా కొంత ఒత్తిడి ఏర్పడుతోంది.తన డెడికేషన్‌కి ఫ్యాన్స్ ఫిదా అయినా, ఆయన ఆరోగ్యంపై మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏం చేసినా, ఎంత బిజీగా ఉన్నా ఆరోగ్యం ముఖ్యం అన్నది పవన్ కళ్యాణ్‌కు మరింతగా గుర్తు చేయాలి అంటూ సోషల్ మీడియాలో అభిమానులు స్పందిస్తున్నారు.ఇక ఫ్యూచర్ ప్లాన్ చూస్తే.. సినీ ప్రాజెక్టులు పూర్తిచేయగానే, పవన్ రాజకీయాలకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. "ప్రజల శ్రేయస్సే ప్రధానం, సినిమాలు తర్వాత" అన్న అభిప్రాయంతో ఆయన ముందుకు సాగుతున్నారు.సినిమాల్లో స్టార్ హీరోగా, రాజకీయాల్లో ప్రజానాయకుడిగా రెండు రంగాల్లోనూ పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, అభిమానుల అభిమానం, ప్రజల ఆశలన్నీ నెరవేర్చాలంటే ఆరోగ్యంగా ఉండడం అత్యవసరం. సినిమా, పాలిటిక్స్ రెండింటినీ సమర్థవంతంగా నడిపించడంలోనూ విశ్రాంతి, ఆరోగ్యం కూడా ఇన్నర్ పార్ట్ కావాల్సిందే.

# సరస్వతిగా వరలక్ష్మి

వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకేశారు. స్వీయ దర్శకత్వంలో తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి ఆమె ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా పేరు 'సరస్వతి'. శనివారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని విడుదల చేశారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్ పాత్ర ఊహలకు అందని విధంగా ఉంటుందని, ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ప్రకాశ్‌రాజ్, ప్రియమణి, నవీన్‌చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ప్రవీణ్ డేనియల్, నిర్మాణం: దోస డైరీస్.




Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146


## శ్వాసకోశ వ్యాధులకు శ్రీరామ హాస్పిటల్ లో అత్యాధునిక చికిత్స,

**బతకడు అనుకున్న పేషంటు కోలుకున్నాడు,**

**గ్రామస్తులు కుటుంబ సభ్యులు డాక్టర్ కు అభినందనలు,**

**శ్వాసకోశ వ్యాధులకు సకాలంలో ట్రీట్మెంట్ అందాలి,**

**శ్రీరామ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రవీణ్ నాయక్,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 27,

మహబూబాద్ జిల్లా కేంద్రంలో శ్రీరామ హాస్పిటల్ యందు శ్వాసకోశ వ్యాధులకు అత్యధిక వైద్య సేవలు అందిస్తున్నట్లు శ్వాసకోశ వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన తొవ్వ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గత వారం నెల్లికుదురుకు మండల కేంద్రానికి చెందిన సొందుకాన్ అనే శ్వాసకోశ మరియు గుండె జబ్బు గల వ్యక్తికి లో బిపి, లో పల్స్, హార్ట్ ప్రాబ్లమ్, తో (మల్టిపుల్ డిసీస్) శ్వాస పీల్చుకోలేక ఉండడంతో శ్రీరామ హాస్పిటల్ కు పేషెంట్ ను తీసుకొని రావడం వెంట వెంటనే ట్రీట్మెంట్ చేయటం తో పేషంటు రెండు రోజులకు కోలుకొని మరో రెండు రోజులు హాస్పిటల్ లో ఉంచుకొని మెరుగైన వైద్య సేవలు అందించి డిశ్చార్జ్ చేయటం జరిగిందని తెలిపారు. ఐదు రోజులు అయిన తర్వాత మరల తిరిగి చెకప్ కోసం శ్రీరామ హాస్పిటల్ కు రావడంతో పేషంటు కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ నాయక్ ను సొందు కుటుంబ సభ్యులు అభినందించారు. మా గ్రామంలో సొందు చనిపోయాడు అని అందరూ అనుకున్నారు కానీ శ్రీరామ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రవీణ్ నాయక్ ఎంతో రిస్కు తీసుకొని నన్ను కాపాడి బతికించాడు, నేడు మీ అందరి ముందు నేను ఇలా మాట్లాడగలుగుతున్నాను ఎన్ని జన్మలెత్తిన ఈ డాక్టర్ రుణం తీర్చుకోలేను అని అన్నారు. వైద్య సేవలకు వచ్చిన పేషంటు తరపు బంధువులు డాక్టర్ కు సపోర్టుగా ఉండి హామీ ఇస్తే క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న పేషెంట్ ను కూడా ట్రీట్మెంట్ చేసి బతికించవచ్చని డాక్టర్ అన్నారు. ముందు ముందు కూడా శ్రీరామ హాస్పిటల్ లో అత్యధిక వైద్య పరికరాలతో వెంటిలేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ముఖ్యంగా శ్వాసకోశ తో ఇబ్బందులు పడే పేషెంట్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటాలు చేయాలి,

**విద్యార్థులు నిరంతరం శ్రమించాలి,**

**ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి సెప్టెంబర్ 27,

భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి సాధించు కోవాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ కొరవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 118 వ జయంతి ఉత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఎన్నో త్యాగాలు చేసి బ్రిటిష్ వారితో పోరాటాలు నిర్వహించి ప్రాణాలర్పించారని అన్నారు. భగత్ సింగ్ చరిత్ర గురించి పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా యువకులు విద్యార్థులు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నందిని. హర్షిత. వీరన్న. నరేష్. వినోద్. తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు**




యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 28 :

వలిగొండ పట్టణ కేంద్రంలో కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన కామ్రేడ్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉరికొయ్యలను ముద్దాడిన వీర కిషోరం నేటి యువతి, యువకులు భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో వారి జీవిత చరిత్రను పొందుపరచాలని అన్నారు అదేవిధంగా ఈ దేశంలో నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎదురు తిరిగి ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఆనాడు భగత్ సింగ్ బ్రిటిష్ పార్లమెంట్ పై బాంబులు వేసి కరపత్రాలు విసిరినాడు అని అన్నారు నేటి యువత వారి ఆదర్శభావాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీనారాయణ,గుండెగాని నాగరాజు బాలగోని రాజు, బాలాగోని మచ్చ గిరి,దాసరి మాణికుమార్, కనబోయిన శివసాయి,ఆదిమూలం రమేష్,ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

**-తిరుమల ప్రభాకర్ రెడ్డి.**



బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్ 28.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడం దేశ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని, దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కుల సర్వే నిర్వహించి,అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి,తాజాగా జీవో జారీ చేయడం ద్వారా బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన రాజ్యాధికారాన్ని కల్పిస్తోందని తెలిపారు.ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఎంతోగానో ఉందని అన్నారు.ప్రతి బీసీ బిడ్డ,యువత కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎస్సై డి నాగరాజు



యాదాద్రి జిల్లాబీ రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 28

నల్గొండ ఇండోర్ స్టేడియంలో 2025-2026 ఉమ్మడి నల్లగొండ జిల్లా 69 వ ఎస్ జి ఎఫ్ తైక్వాండో బాల బాలికల సెలక్షన్స్ శనివారం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలాని చెందిన యండి ఉమర్ అండర్ 14 బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ మరియు మినుముల అభినయ్ ఉండర్ 17 బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు .వీరికి రామన్నపేట ఎస్సై డి నాగరాజు మెడల్స్ అందజేసి అభినందిచారు.జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు

## అక్టోబర్ 6 న చౌటుప్పల్ లో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాసభ

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: సెప్టెంబర్ 28 :




వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నాలుగు మండలాల చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా పెన్షన్ దారుల ఆశాజ్యోతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.ఆదివారం రామన్నపేట మండల కేంద్రం లోని స్థానిక రహదారి బంగ్లా లో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు.కానీ తెలంగాణలో రూ 6. వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు.2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి , వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు.ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు.కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ నలుమూల తిరుగుతూ అక్టోబర్ 6వ తేదీన చౌటుప్పల్ కు వస్తున్నారని అన్నారు.చౌటుప్పల్ లో రామన్నపేట, చౌటుప్పల్,పోచంపల్లి,ల్ సంస్థాన్ నారాయణపురం మండలాల పెన్షన్ దారుల సభ జరుగుతుంది అని, ఈ సభకు రామన్న పేట మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ తొలితరం నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి మాదిగ, నాయకులు వంగాల మారయ్య మాదిగ, కాందాల దేవేందర్ మాదిగ, ఈర్లపల్లి రమేష్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, శివగాళ్ల కృష్ణ మాదిగ, నోముల కృష్ణ మాదిగ, నోముల స్వామి మాదిగ, మేడి మల్లేశం మాదిగ, ముత్యాల లింగయ్య మాదిగ, మేడి మత్స్యగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పుసులూరు రంగయ్య మరణం పార్టీకి తీరని లోటు.

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి.**




బయ్యారం,తొవ్వ,సెప్టెంబర్ 28.

బయ్యారం మండల సిపిఐ మాజీ కార్యదర్శి పుసులూరి రంగయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం ఆయన భౌతిక గాయానికి ప్రముఖుల ఘన నివాళులు అర్పించారు.అనంతరం రంగయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం అనేక పోరాటాలలో పాలుపంచుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని అన్నారు. బయ్యారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేవారని,కార్మికుల,ఉద్యోగస్తుల పేద ప్రజల పక్షాన నిలబడి బయ్యారం మండలంలో తనదైన ముద్ర వేశారన్నారు.అనునిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు చేసి, తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన పాత్ర మరువలేదన్నారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోతామని బి.విజయసారథి అన్నారు.రంగయ్య అంతిమయాత్రలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ సారధి రెడ్డి,నల్లు సుధాకర్ రెడ్డి,కట్టబోయిన శ్రీనివాస్, చిన్న చంద్రన్న,సారయ్య,నాగయ్య, సారిక శ్రీను,జంపాల వెంకన్న,నాదేండ్ల పద్మ, పెరుగు కుమార్,చింత కుంట్ల వెంకన్న,మామిండ్ల సాంభ లక్ష్మి, నెల్లూరి నాగేశ్వర్ రావు,కర్ణం రాజన్న, తండా సందీప్, రమేష్, కళింగ రెడ్డి,రాజు,శ్రీను,రమేష్,బిక్షం,ఇంకా వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## మక్కాకు వెళుతున్న మౌలానాకు ఘన సన్మానం

తొవ్వ, నర్సింహులపేట, సెప్టెంబర్. 28



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని మజ్జిదే మహబూబియా (మసీదు)లో పనిచేస్తున్న మౌలానా (ఇమామ్) మహమ్మద్ నయీమొద్దీన్ తేదీ.04-10-2025 శనివారం రోజున మక్కా మసీద్ లో 15 రోజులపాటు ఉమ్రా చేయుటకు నర్సింహులపేట నుండి బయలుదేరి వెళుతున్న సందర్భంగా ఆదివారం రోజున మండల కేంద్రం లోని మహబూబియా మస్ జిదే కమిటీ సభ్యులు మౌలానా నయీమోద్దీన్ గారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ మహ్మద్ జాహూర్, నయాబ్ సదర్ మహ్మద్ ఇసాఖుద్దీన్, ఎం. డి థాహర్, మహ్మద్ మున్వర్, అంజద్, ఖాజం అలీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొలనకొండ వేణుకు గౌరవ డాక్టరేట్......

**నర్సంపేట, సెప్టెంబర్ 28, తొవ్వ న్యూస్:**



సామాజిక సేవా రంగంలో ఆర్టీసీ నర్సంపేట డిపో కండక్టర్ గొలనకొండ వేణుకు తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్టు గౌరవ డాక్టరేట్ పురస్కారంతో హైదరాబాద్ లో ఆదివారం సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీనటులు డా. బాబూ మోహన్ చేతుల మీదుగా వేణు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వేణు17సంవత్సరాల నుండికండక్టర్ఉద్యోగంచేస్తున్నారు. ఆయన ఉద్యోగంతో పాటు గత కొన్నేళ్ల నుండి చేస్తున్నటువంటి సామాజిక సేవలను గుర్తించి వారు ఈ పురస్కారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందించారు. కరోనా,క్యాన్సర్,గుండెపోటు... ఇలా వివిధ కారణాలతో చనిపోయిన, అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ముందడుగు వేసి ఉద్యోగుల సాయంతో విరాళాలు సేకరించి ఇప్పటి వరకు లక్షల్లో ఆర్థిక సహాయం అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సొంత గ్రామంలో తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీవితాంతం దుస్తుల పంపిణీకి శ్రీకారం చుట్టడం, గ్రామస్తుల సహాయంతో అనారోగ్యానికి గురైన వారిని ఆదుకోవడం, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాలు చేశారు. గ్రామఅభివృద్ధిలోభాగస్వామ్యం కావడానికి గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక సృష్టించడమే కాకుండా, వ్యవస్థాపక అధ్యక్షుడిగా వినూత్న కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నేత, ఆర్టీసీ జేఏసీ నాయకుడు, టీజేఎంయూ డిపో సెక్రటరీ, ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం నిరహార దీక్షలు తదితర సుదీర్ఘ సమస్యల కొరకై వేణు విశేష కృషి చేశారు. ఆపదలోనున్న ఆర్టీసీ కుటుంబాలకు భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికుల సెల్ఫ్ కేర్టీంమరియుగురిజాల విలేజర్స్ సెల్ఫ్ కేర్ టీంలను ఏర్పాటు చేసి, క్రౌడ్ ఫండింగ్ నిధుల ద్వారా అట్టి కుటుంబాలను లక్షల రూపాయలతో ఆదుకునే ఆలోచన ఉన్నట్లు ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల నర్సంపేట డీఎం కె. ప్రసూనలక్ష్మీ వేణును అభినందించింది. తోటి ఉద్యోగులు, గురిజాల గ్రామస్తులు, సన్నిహితులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ రావడం పట్ల సహకరించిన ప్రతి తోటి ఆర్టీసీ మిత్రులు, అధికారులు, గురిజాల గ్రామస్తులకు పేరు పేరున వేణు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గౌరవ ప్రతీక బతుకమ్మ

**బతుకమ్మ కోలాటాల మహిళలకు చీరల పంపిణీ చేసిన “చిలువేరు “**

**మండల కేంద్రంలోని 3 గ్రామాలకు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన సమ్మయ్య గౌడ్**



తొవ్వ ,కేసముద్రం ,సెప్టెంబర్ 29:

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గౌరవ ప్రతీక బతుకమ్మ అని ఆడపడుచులకు తోబుట్టువుగా వారి కుటుంభంలో సభ్యునిగా

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కోలాటాలు వేయనున్న మహిళలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ చీరలను అందజేశారు..కేసముద్రం మండలంలోని, ఉప్పరపల్లి,అర్పణ పల్లి, అమీనాపురం గ్రామాలకు చెందిన100 మంది కోలాటం మహిళా సోదరీమణులకు ఎసల్ల సత్యనారాయణ, చాగంటి రాము,పబ్బతి సారంగం,మోడెం రాజుహరిణి,ఎర్రంశెట్టి అశోక్ ల ఆధ్వర్యంలో తమకు ఏకరూప చీరలు అందించాలని చిలువేరు ను అడుగగా ఆడబిడ్డలందరికీ అన్నలా అండగా ఉంటానని వారికి ఇచ్చిన మాటకు కట్టుబడి సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... ఆడబిడ్డలందరూ తనకు అక్క చెల్లెళ్ళు అని, వారిని తన తోబుట్టువులుగా భావించి అడగగానే చీరలను అందజేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని,నా అనేవారికి ఏ విషయంలోనైనా తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆనందం లోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా కోలాటం మహిళలు మాట్లాడుతూ... అన్న మీ గొప్ప మనసుకు మీ ఔన్నత్యానికి మేము కృతజ్ఞతగా ఉంటామని, ఒక అన్నగా, ప్రతి కుటుంబానికి కొడుకులా మీరు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలు మరువలేనివని, మీ ఆశయాలకు మేము ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, లక్కాకుల సత్యనారాయణ, ఎసల్ల సత్యనారాయణ,చాగంటి రాము, మోడెం రాజు, పబ్బతి సారంగపాణి, కట్టన్న,విజేందర్ గౌడ్,గంధసిరి వెంకట్,రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక బతుకమ్మ

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ...**

**బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్ ,**



తొవ్వ , ప్రతినిధి ,సెప్టెంబర్ 28:

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక బతుకమ్మ అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్ , అన్నారు ఆదివారం రాష్ట్ర అధికార కార్యక్రమం లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలలో హెూంగార్డు ఆఫీసర్స్, నుంచి మొదలుకొని అన్ని పోలీస్ స్టేషన్స్ అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు, అధికారులు వారి కుటుంబ సభ్యులతొ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ దసరా నవరాత్రుల సందర్భంగా ఉద్యోగులందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మను అందంగా పేర్చిన వారికీ బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, శ్రీనివాస్,సీఐలు, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

**బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు**



హైదరాబాద్, సెప్టెంబర్ 28:

బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ నిజమైన గొప్ప దేశభక్తుడని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్సంగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించి దేశ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశం కోసం అసమాన త్యాగాలు చేసిన భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సామ్రాజ్యావాదులు, కార్పొరేట్ సంస్థల నుండి రక్షించాలని కోరారు. భారత దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను భగత్ సింగ్ కు ప్రదానం చేయడం ద్వారా భగత్ సింగ్ దేశానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించాలని లక్ష్మణ్ రావు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.సుదర్శన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గౌట్ గణేష్, దత్తు పటేల్, దత్తాత్రేయ, మన్ను సింగ్, నన్ను సింగ్, దత్తా దాపురంగ్, గురు దయాల్ సింగ్, మహేష్ గౌడ్, అనిల్ కుమార్, విజయ్ గోవింద్ సింగ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



తొవ్వ ,తోఋరు ,సెప్టెంబర్ 23::

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం , రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు కూడా హాజరయ్యారు. అక్కడ గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాల్లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి ఆరాధనతో సమాజంలో శాంతి, సౌభ్రాత్రుత్వం, ధైర్యం పెరుగుతాయి. ఇటువంటి పండుగలు గ్రామాల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు చిన్నారులకు మన సంప్రదాయాలను పరిచయం చేస్తాయి. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు..అలాగే, ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ఆరాధించి క్షేమం, ఆనందం పొందాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమాల్లో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.